# విజయవాడ వార్త

## మంగళగిరి ప్రీమియర్ లీగ్‌లో సందడి చేసిన మంత్రి నారా లోకేష్

మంగళగిరి, జనవరి 16, ప్రభాతవార్త : మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళగిరి బైపాస్ రోడ్డులోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్న మంగళగిరి




ప్రీమియర్ లీగ్ సీజన్4 క్రికెట్ పోటీల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సందడి చేశారు. ముందుగా బోగి ఎస్టేట్స్ కు చేరుకున్న మంత్రి లోకేష్ కు స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎంపీఎల్4లో భాగంగా 27వ రోజు, మూడో రౌండ్ ఆఖరి మ్యాచ్ లో వల్లభనేని వెంకట్రావ్ యూత్, విక్కీ 11 జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ టాస్ వేశారు. కొద్దిసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను మంత్రి ఉత్సాహపరిచారు. వల్లభనేని వెంకట్రావ్ యూత్ జట్టు టాస్ నెగ్గి బ్యాటింగ్ ను ఎంచుకుంది. అనంతరం ఇరు జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ ను మంత్రి లోకేష్ వీక్షించారు. అనంతరం అందరితో కలిసి ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, మంగళగిరి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావుతో పాటు పలువురు స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున స్థానిక ప్రజానీకం పాల్గొన్నారు.

## రైతన్నలకు సన్మానం

గంపలగూడెం, జనవరి 16, ప్రభాతవార్త: గంపలగూడెం మండలం పెనుగొలనులో కనుమ పర్వదిన సందర్భంగా శుక్రవారం రైతులను షిర్డిసాయిబాబా సేవా కమిటీ ఆధ్వర్యంలో సత్కరించారు. 18 మంది రైతులను సత్కరించి రైతులేనని, కనుమ పర్వదినం నాడు రైతులను సముచిత రీతిలో సత్కరించినట్లు కమిటీ అధ్యక్షుడు వూటుకూరు నారాయణరావు తెలిపారు. స్థానిక ప్రముఖులు వెదురు వెంకటరెడ్డి, దేవరపల్లి రమేష్, కొండేటి



జ్ఞాపికలు అందజేశారు. ఆరుగాలం కష్టపడి పంటలను పండించి పట్టెడన్నం పెట్టేది వెంకటప్పయ్య, పొట్టి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అతావుల్లా బాబా బొగ్దాది బాబా దర్బార్‌లో ఘనంగా షబే మేరాజ్ తాజ్ బాబా ఛబ్బీస్

ఎ కొండూరు, జనవరి 16, ప్రభాతవార్త : ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబె ఎ బాగ్దాద్‌లో శుక్రవారం రాత్రి షబేమేరాజ్ పర్వదినం రాత్రిని మరియు నాగపూర్ హుజూర్ హజరత్ సర్కార్ సయ్యద్ ముహమ్మద్ బాబా తాజుద్దీన్ తాజుల్ ఔలియా నాగ్‌పూర్ షరీఫ్ మహాత్ముల ఛబ్బీస్‌వి షరీఫ్‌ను పురస్కరించుకుని ఈ ఆధ్యాత్మిక ధార్మిక దైవచింతన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అలుపెరుగని అన్నదాత, నఖీబుల్ ఔలియా హజరత్ ముహమ్మద్ అతావుల్లా బాబా వారి దివ్య ఆశీస్సులతో బాబా ఆధ్యాత్మిక వారసుడు, పీఠాధిపతి మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ బాబా వారు కులమతాల



కతీతంగా దర్బార్, అండ్ దర్గాకు విచ్చేసిన భక్తులకు దివ్య అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాఫర్ సాధిఖ్, బొగ్దాది, తాజ్ ఖాదర్‌బాబు, ఖాదర్ షా మదాని పాల్గొని భక్తులకు సేవలందించి అతావుల్లా బాబా కృపకు పాత్రులయ్యారు.

## కనుల పండువగా శ్రీవారి తెప్పోత్సవం

తెనాలి టౌన్ జనవరి16(ప్రభాతవార్త): పట్టణంలోని వైకుంఠపురంలో వేంచేసిన శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ప్రతి సంవత్సరం సంక్రాంతి రోజు నిర్వహించే శ్రీ స్వామివారి తెప్పోత్సవాన్ని చేసి తెప్పోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా దారిపొడుగున అశేష భక్తజనావళి గోవింద నామాలతో స్వామివారిని కీర్తించారు. అలాగే ప్రత్యేక వాహనంపై ఏర్పాటు చేసిన, స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలతో



గురువారం సాయంత్రం, పడమర కాలువ లో అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన హంస వాహనంపై శ్రీ స్వామి వారు అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలు ఏర్పాటు చేసి తెప్పోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ సహాయకమిషనర్, మంతెన అనుపమ మరియు డిఎస్పి.బి.జనార్ధన రావు,శ్రీ స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులతో భరతనాట్యం లాంటి సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మంగళ వాయిద్యాల నడుమ, అర్చకుల వేదమంత్రోచ్చారణల నడుమ స్వామివారు అమ్మవారితో కలిసి తెప్పోత్సవం నిర్వహిస్తుంటే, చల్లని సాయంత్రంవేళ ఈ కార్యక్రమం కన్నుల పండుగగా సాగింది.

## ఏపి పీసెట్ కన్వీనర్‌గా సత్యపాల్ కుమార్

ఆచార్యనాగార్జునవిశ్వవిద్యాలయం, జనవరి16, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2026 (ఏపి పీసెట్) నిర్వహణకు కన్వీనర్‌గా వ్యాయామ విద్య ఇన్‌చార్జ్ డైరెక్టర్ ప్రొఫెసర్ పి.పి.సత్యపాల్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు పలు ఎంట్రన్స్ టెస్ట్‌ల కన్వీనర్‌లను నియమిస్తూ ఉన్నత విద్యా మండలి సెక్రటరి ప్రొఫెసర్ బి.తిరుపతిరావు ఉత్తర్వులు జారీ చేశారు. పీసెట్ మే/జూన్ నెలల్లో నిర్వహించనున్నారు.

**దూరవిద్య పరీక్షల హాల్‌టికెట్‌లు విడుదల**

ఏఎన్‌యు దూరవిద్యా కేంద్రం ఈనెల 20వ తేదీ నుంచి నిర్వహిస్తున్న 3, 5 సెమిస్టర్ పరీక్షలకు సంబంధించి హాల్ టికెట్‌లు దూరవిద్య వెబ్‌సైట్‌లో ఉంచారు. అభ్యర్థులు హాల్ టికెట్‌లు డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షలకు హాజరుకావాలని దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ ఆచార్య వి.వెంకటేశ్వర్లు తెలిపారు.

## యధేచ్ఛగా కోడిపందేలు

గంపలగూడెం, జనవరి 16, ప్రభాతవార్త: సంక్రాంతి జూదాల పేరుతో తిరువూరు నియోజకవర్గంలో కోడిపందాలు ఇతర జూదాలు మూడు రోజుల పాటు యదేచ్ఛగా జరిగాయి. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 20కి పైగా పందాల బరులు ఏర్పాటు చేశారు. పేద, మధ్యతరగతి వర్గాలు ఈ జూదాల్లో పెద్ద మొత్తంలో డబ్బు పోగొట్టుకున్నారు. తిరువూరు నియోజకవర్గంలోని విస్సన్నపేట మండలం



తాతకుంట్ల, తిరువూరు మండలం కాకర్ల, గంపలగూడెం మండలం ఊటుకూరులలో భారీ స్థాయిలో కోడిపందాలు జరిగాయి. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, మహబూబా బాద్, హన్మకొండ తదితర జిల్లాల నుంచి వచ్చిన బూదరులు తిరువూరు నియోజకవర్గంలో జరిగిన జూదాల్లో పాల్గొన్నారు. కోసు, పేకాట, గుండాటల్లో పెద్దమొత్తంలో దబ్బులు పోగొట్టుకున్న వారు లబోదిబోమన్నారు. పందాల బరుల వద్ద అధిక ధరకు మద్యం అమ్మకాలు జరిగాయి.

**జూదరులపై బౌన్సర్ల దౌర్జన్యం:** గంపలగూడెం మండలం తోటమూలలో, తిరువూరు మండలం కాకర్లలో కోడిపందాల బరులవద్ద బౌన్సర్లు జూదరులపై దాడికి దిగడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తోటమూలలో బౌన్సర్లు డమ్మీ గన్లతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారు. తిరువూరు పట్టణంలోని రాజుపేటలో రెండు బిరుల వద్ద జాతీయ రహదారిపైనే వాహనాలను అడ్డదిద్దంగా నిలిపివేయడంతో భారీవాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అనధికారిక టోల్ గేట్ లు ఏర్పాటుతిరువూరు మండలం కాకర్లలో కోడిపందాల బరుల వద్ద కాక గ్రామ శివారులోనే అనధికారిక టోలేటు ఏర్పాటు చేసి ద్విచక్రవాహనాలకు రూ.50, కార్లకు రూ.200 చొప్పున పందాల బరుల వద్ద నిర్వాహకులు గ్రామంలోకి వచ్చేవారి వద్ద వసూలు చేయడం వివాదాస్పదమైంది. కాకర్ల, రామన్నపాలెం గ్రామాలకు, పొలాలకు వెళ్ళేవారు తీవ్ర ఇబ్బంది పడ్డారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా స్పందించలేదని పలువురు వాపోయారు.

## అటవి సంపదకు తూట్లు!

### - తిరువూరు నియోజకవర్గంలో పట్టించుకోని ఫారెస్ట్ శాఖ తీరుపై ఆక్షేపణ!!

ఎ కొండూరు, జనవరి 16, ప్రభాతవార్త : ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం తిరువూరు, గంపలగూడెం, ఎ కొండూరు, విస్సన్నపేట మండలాల్లో ఫారెస్ట్ శాఖ అధికారుల ఖాళీ పోస్టింగ్‌లు భర్తీ కాక ఉన్న పోస్టుల్లో వారికి ఇన్చార్జ్‌ల వ్యవస్థలో అనేక మండలాల్లో అధికారుల పర్యవేక్షణ లేక అటవీ సంపద దుర్వినియోగం అవుతుందని నియోజకవర్గ ప్రజలు ఆరోపించారు. పై మండలాల్లో అనేక అటవీ సంపదను కొందరు అక్రమార్కులు కొల్లగొడుతున్నా వున్నా అధికారులు ఉదాసీన వైఖరిని, నియోజకవర్గ పర్యావరణ పరిరక్షణ ప్రేమికులు, ప్రజలు విమర్శించారు. ఎకొండూరులో క్రాస్ రోడ్డు నుండి విస్సన్నపేట వెళ్లే ఎంఎన్‌జిఆర్అండ్‌బి రాష్ట్ర రహదారి పక్కన లక్షలాది రూపాయలతో ఎ.కొండూరు, చీమలపాడు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ల నివాసం కోసం క్వార్టర్స్ నిర్మించిన ఈ క్వార్టర్స్‌లో గత దశాబ్ద కాలంగా ఏ ఒక్క ఉద్యోగి నివాసముండడం లేదని దీనివల్ల ఈ క్వార్టర్స్ నిరుపయోగంగా మారి ఆలనా పాలనా లేక శిథిలావస్థకు చేరుకుంటున్నాయని మండల ప్రాంత ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఈ ఏ కొండూరు మండలంలో నివాసం వుండాల్సిన బీట్ ఆఫీసర్లు, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్లు, సెక్షన్ ఆఫీసర్ ఫారెస్టర్ ఏ అధికారి స్థానికంగా మండలంలో నివాసం వున్న దాఖలాలు లేదని ప్రజలు అధికారుల



బాధ్యతా రాహిత్యాన్ని, విధినిర్వహణలో అలసత్వాన్ని ఆక్షేపించారు. ఇకనైనా ఈ నియోజకవర్గంలో 4 మండలాల్లో ఖాళీగా వున్న ఫారెస్ట్ అధికారుల పోస్టులను భర్తీ చేయాలని, అలాగే స్థానికంగా వుండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎం కొండూరు క్రాస్ రోడ్డు సమీపంలో వున్న ఫారెస్ట్ అధికారుల నిరుపయోగంగా వున్న క్వార్టర్‌ను పాడైపోకుండా కాపాడాలని, అలాగే అటవీ సంరక్షణకు చర్యలు తీసుకొని అటవీ సంపదను కాపాడాలని నియోజకవర్గ ప్రజలు ప్రభుత్వాన్ని కోరారు.

## గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి : తెలంగాణా ఇంటలిజెన్స్ ఎస్పీ

పొన్నూరు, జనవరి16, ప్రభాతవార్త: గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణా రాష్ట్ర ఇంటలిజెన్స్ ఎస్పీ ధూళిపాళ్ళ శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని పెదపాలెం గ్రామంలో రక్షిత మంచినీటి పథకాన్ని పున:ప్రారంభించారు. గత ఐదేళ్ళ వైకాపా పాలనలో రక్షిత మంచినీటి పథకం నిర్లక్ష్యానికి గురైంది. గ్రామస్తులు తాగునీటి



కోసం ఎంతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకొన్న ధూళిపాళ్ళ శ్రీనివాసరావు సొంతూరికి ఏదో ఒకటి చేయాలనే ఉద్దేశంతో పథకం పున:ప్రారంభానికి అవసరమైన నిధులు అందజేసి మరమ్మత్తులు చేయించి మంచినీటిని అందజేశారు. ఈ పథకాన్ని శుక్రవారం ఎస్పీ శ్రీనివాసరావు చేతుల మీదుగా గ్రామస్తులు ప్రారంభింపచేయించారు. ఈ కార్యక్రమంలో నూతలపాటి మనోహరప్రసాద్, సముద్రాల ఆశీర్వాదం, గ్రామ పెద్దలు తదితరులున్నారు.

## నెమలిలో కనుమ విశేషపూజలు

గంపలగూడెం, జనవరి 16, ప్రభాతవార్త: గంపలగూడెం మండలం నెమలి శ్రీవేణుగోపాలస్వామి దేవస్థానంలో శుక్రవారం కనుమ పర్వదిన సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని



గోశాలలో ఆవులకు అర్చకులు ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ సహాయ కమిషనర్ సంధ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గోశాలలో గోపూజ మహోత్సవం

మంగళగిరి, జనవరి 16, ప్రభాతవార్త: పెదవడ్లపూడి భగవాన్ శ్రీ సత్య షిరిడి సాయిబాబా మందిరం గోమాత గోశాలలో కనుమ పండుగను పురస్కరించుకొని శుక్రవారం గోపూజలు నిర్వహించారు. గోశాలలోని శ్రీ కృష్ణ పరమాత్మునికి పూజలు జరిపి, సామూహిక మణిద్వీపం పారాయణం నిర్వహించారు. రాష్ట్ర బీజేపీ ప్రోటోకాల్ ఇంచార్జ్, మందిరం ఛైర్మన్ పాతూరి నాగభూషణం, శ్రీమతి సుధారాణి దంపతులు, గోశాల కన్వీనర్ పాతూరి శ్రీనివాసరావు, శ్రీమతి రాధిక దంపతులు పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో గోపూజలు



నిర్వహించారు. అనంతరం పాతూరి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతు పండించిన పంట చేతికి అంది, ఎంతో ఆనందంగా జరుపుకునే పండుగ సంక్రాంతి అన్నారు. అన్ని జంతువులను పూజించడం భారతీయ సంస్కృతిలో ఉందని, రైతులు వ్యవసాయం చేసే రోజున ఆవులు, ఎద్దులను పూజిస్తారన్నారు. కనుమ రోజున ఆవులు, ఎడ్లను పూజించే ఆచారం ఉందన్నారు. గోపూజ గోవిందుని సేవని, ప్రతి ఒక్కరు గోవులను పూజించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళా భక్తులు, గోశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పండుగలు సంస్కృతీ సాంప్రదాయాలకు నెలవు

ఎ కొండూరు, జనవరి 16, ప్రభాతవార్త : కనుమ పండుగను పురస్కరించుకుని ఎ కొండూరు మండలం తెదేపా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేకల రామారావు (జాన్) ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుకు మండల ప్రజలకు హిందూ ముస్లీం క్రైస్తవ సోదరులకు కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగలను సంస్కృతి సాంప్రదాయాలకు నెలవని పండుగల ప్రాముఖ్యతను మేకల జాన్ వివరిస్తూ హిందూ ముస్లీం క్రైస్తవులు బాయ్ బాయ్‌గా వుండాలని ఆకాంక్షించారు.

## మంగళగిరికి చెందిన అంధ రచయిత్రి వ్రాసిన నవలను ఆవిష్కరించిన మంత్రి లోకేష్

మంగళగిరి, జనవరి 16, ప్రభాతవార్త : మంగళగిరి 26వ వార్డుకు చెందిన విభిన్న ప్రతిభావంతురాలు చింతక్రింది సాయిజ్యోతి రచించిన చేయి వీడని చెలిమి అనే నవలను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆవిష్కరించారు. ఈ మేరకు ఉండవల్లి నివాసంలో కుటుంబంతో సహా సాయిజ్యోతి మంత్రి నారా లోకేష్ ను కలిశారు. అంధురాలైన సాయిజ్యోతి మొబైల్ లో వాయిస్ ఇన్ పుట్ సాంకేతిక పరిజ్ఞానం సాయంతో రచనలు చేస్తున్నారు. చైత్రశ్రీ కలం పేరుతో కవితాంజలి అనే కవితా సంపుటితో పాటు మంచుతాకిన ప్రేమ, ఎవరు అతన్ను అనే నవలలు, సామాజిక స్పృహ కలిగించే కథలు రచించారు. నూతక్కి హైస్కూల్ లో జూనియర్ అసిస్టెంట్ గా ఆమె పనిచేస్తున్నారు. వైకల్యాన్ని జయించి తన ప్రతిభతో యువతరానికి




స్ఫూర్తిగా నిలిచిన సాయిజ్యోతిని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ అభినందించారు. భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## భక్తి శ్రద్ధలతో అయ్యప్పస్వామికు అభిషేకాలు

గుంటూరు కల్చరల్, జనవరి 16, ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్ లోని శ్రీపద్మావతి గోదా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆలయ పాలకమండలి, భారతి ధార్మిక విజ్ఞాన్ పరిషత్ సంయుక్త నిర్వహణలో నిర్వహిస్తున్న సద్ది కార్యక్రమాల్లో భాగంగా మకర సంక్రాంతి సందర్భంగా గురువారం సాయంత్రం గంగిరెద్దుల విన్యాసాలు జరిగాయి. అన్నమయ్య కళావేదికపై అతిథులు క్రేన్ సంస్థల అధినేత గ్రంధి కాంతారావు దంపతులు పాల్గొని అయ్యప్ప శరణుఘోషతో స్వామి అభిషేకాలు ప్రారంభించారు. అతిథులు 18మెట్ల దీపాలు వెలిగించి మకరజ్యోతి వెలిగించారు. విశేష సంఖ్యలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో చుక్కపల్లి రమేష్ బ్రదర్స్, బొల్లేపల్లి దంపతులు, ఆలయ పాలకమండలి అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ మస్తానయ్య, బొర్రా ఉమామహేశ్వర రావు, పాలకవర్గం పాల్గొన్నారు.

## మంగళగిరిలో హజరత్ అలి పీర్ల పంజా, మదర్సాను సందర్శించిన మంత్రి లోకేష్

మంగళగిరి, జనవరి 16, ప్రభాతవార్త: పాత మంగళగిరి 26వ వార్డులో పునర్ నిర్మించిన హజరత్ అలి పీర్ల పంజా, మదర్సాను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు. హజరత్ అలి పీర్ల పంజా, మదర్సా అభివృద్ధికి మంత్రి లోకేష్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావుతో పాటు హజరత్ అలి కమిటీ అధ్యక్షులు షేక్ సుభాని, షేక్ రఫి, షేక్ జాని, షేక్ సాదిక్, షేక్ మహ్మద్ అలీ, షేక్ ఆషిక్, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



రూ.2.5 లక్షల ఆర్థిక సాయం అందించారు. ముందుగా పీర్ల పంజా ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు ముస్లీం మతపెద్దలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అందరితో కలిసి ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, గుంటూరు పార్లమెంట్



## ఘనంగా స్వామివార్ల తెప్పోత్సవం

యడ్లపాడు, జనవరి 16, ప్రభాతవార్త : అంగరంగ వైభవంగా ప్రత్యేక పూలతో అలంకరించి సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివార్లను ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన పడవలలో జలవిహారం సన్నివేశం పలువురిని అకర్షించింది. మండల పరిధిలోని లింగారావుపాలెం గ్రామం



మధ్యలో ఉన్న చెరువులో శ్రీ గంగా పార్వతీ సమేత మల్లిఖార్జునస్వామి వార్లను, మరియు సీతారామస్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. అదేవిధంగా జాలాది గ్రామంలో శ్రీ హరిహర దత్తక్షేత్రంలోని శ్రీ సీతారామస్వామి ఉత్సవ విగ్రహాలను గ్రామ సమీపంలో ఉన్న చెరువులో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన పడవలలో తెప్పోత్సవ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాలను స్దానిక గ్రామస్తులతోపాటు పరిసర గ్రామాల నుండి భారీగా తరలివచ్చి స్వామివార్ల జలవిహారాన్ని వీక్షించి తరించారు.

## ఘనంగా శ్రీ వేణుగోపాల స్వామివారి గ్రామోత్సవం



యడ్లపాడు, జనవరి 16, ప్రభాతవార్త : సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాలలో స్వామివార్ల గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామంలో వేంచేసి యున్న శ్రీ శ్రీవేణుగోపాల స్వామి వారి గ్రామోత్సవం మంగళవారం రాత్రి ఘనంగా గ్రామంలో నిర్వహించారు. ఉదయం నుండి భక్తులు భారీగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జరిగిన గ్రామోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సంక్రాంతి సందర్భంగా డ్యాన్స్‌బేబీ డాన్స్ పోటీలు

మాచర్ల, జనవరి 16 ప్రభాతవార్త: సంక్రాంతి సందర్భంగా శ్రీరామకృష్ణ సేవా మండలి ఆధ్వర్యంలో రెంటచింతలలోని డాన్స్ బేబీ డాన్స్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో మాచర్ల శ్రీసత్యసాయి విద్యావిహార్‌లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని బి.నాగవర్షితరెడ్డి ప్రథమ బహుమతి సాధించింది. రెండో బహుమతి పల్చూరి రాశిప్రియ, మూడో బహుమతి బి.చనస్యలక్ష్మి



సాధించారు. ఈ పోటీల్లో 31 మంది పాల్గొనగా ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో నాగవర్షిత ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఆహుతులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా సేవా మండలి సభ్యులు మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల్లో భాగంగా పలు పూజా కార్యక్రమాలు, ముగ్గుల పోటీలు, డ్యాన్స్ బేబీ డాన్స్ పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. సంప్రదాయ నృత్యాలైన కూచిపూడి,



భరతనాట్యం కనుమరుగవుతున్న వేళ నాగవర్షిత ప్రదర్శించిన ఆహుతులను ఆకట్టుకుందని కితాబిచ్చారు. ఈ సందర్భంగా నాగవర్షిత మాట్లాడుతూ తనకు కూచిపూడి నేర్పిన దశరథ్ మాస్టర్‌కు పాఠశాల యాజమాన్యం అక్కినేని అనిల్, జక్కా శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ వై.రమాదేవి, ఉపాధ్యాయులకు, తన తల్లిదండ్రులకు, పోటీలు ఏర్పాటు చేసిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపింది. పోటీలకు జడ్జిలుగా సెల్వరాజు, నాగేంద్రం వ్యవహరించారు. కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు పల్చూరి రామారావు, నాళం పెద్దబాబు, గుంట కాశిరెడ్డి, పల్చూరి శివరామకృష్ణ, పల్చూరి సాయికృష్ణ, యేచూరి సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

## తాపీ కార్మికుని కుటుంబానికి ఆర్థికసాయం

మాచర్ల, జనవరి 16 ప్రభాతవార్త: ఇటీవల మృతి చెందిన భవన నిర్మాణ కార్మికుడు అడిగొప్పల శ్రీను కుటుంబానికి మాచర్ల పట్టణ తాపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందించారు. మట్టి ఖర్చుల కోసం శ్రీను కుమారుడు విజయ్‌కుమార్‌కు రూ.7 వేలు యూనియన్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి మాచర్ల పట్టణ తాపీ వర్కర్స్ యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,



కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గాజుల చెన్నయ్య, గౌరవాధ్యక్షులు చల్లా నాగేశ్వరరావు, అప్పారావు, గౌరవ సలహాదారులు వెంకటస్వామి, బత్తిన శ్రీను, సెక్రటరీ మౌలాలి, వైస్ ప్రెసిడెంట్ బత్తుల కోటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీలు ఉప్పుతోళ్ల అంజి, చిన్న దుర్గారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పగడాల సుధాకర్, చల్లా శ్రీను, ట్రెజరర్ ఉప్పుతోళ్ల పుల్లారావు, జానీ బాష మేస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## మూసాపురంలో పంతం నెగ్గించుకున్న కోడి

పెదకూరపాడు, జనవరి 16, ప్రభాతవార్త: సంక్రాంతి సంబరాల్లో భాగంగా మాలుమూల ప్రాంతమైన ముసాపురం గ్రామంలో కోడి పందాలు నిర్వహించారు. బరులు కట్టి కోడికి కత్తి కట్టి పందాలు నిర్వహించారు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా పెదకూరపాడు మండలంలో కోడిపందాలు నిర్వహించటం విశేషం. ఒకవైపు పోలీస్ శాఖ కోడిపందాలు నిర్వహించరాదని ప్రకటన చేశారు. ఒకే



గ్రామంలో రెండు గ్రూపులుగా చేరి విడివిడిగా బరులు నిర్వహించి స్థానిక నేతలు తమ పంతం నెగ్గించుకున్నారని ప్రజలు అన్నారు. మరోవైపు సరదా కాస్త నోరులేని జీవాలను ప్రాణం తీస్తూ పందాలు నిర్వహించారని జంతు ప్రేమికులు అన్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి విచారణ చేపట్టి సుమోటోగా కేసు పెట్టాలని జంతు ప్రేమికులు కోరారు.

## అంగరంగ వైభవంగా స్వామి వార్ల తెప్పోత్సవం

పెదనందిపాడు, జనవరి 16,ప్రభాతవార్త సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా పెదనందిపాడు లోని శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ సోమేశ్వర స్వామి. శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి. శ్రీ సీత లక్ష్మణ సమేత శ్రీ కోదండ రామస్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను. స్థానిక పెద చెరువులో ఏర్పాటుచేసిన తెప్పపై ఉంచి. జల విహార కార్యక్రమాలను కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని భక్తులు అధి సంఖ్యలో తిలకిగించారు. అనంతరం స్వామి వార్లను గ్రామ వీధులలో ఊరేగింపుగా భక్తులకు దర్శనమిచ్చారు. గురు శుక్రవారాల్లో మండలంలోని పలు గ్రామాల్లో ఈ తెప్పోత్సవ కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు.

# పల్నాడు జిల్లా వార్త



## బీసీల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు

నరసరావుపేట, జనవరి 16 ప్రభాతవార్త ::బీసీలతో పాటు ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీ వర్గాల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోందని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు తెలిపారు. పట్టణంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని



మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద మరియు వెనుకబడిన వర్గాలకు విద్య, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష ్యమని చెప తెలిపారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి భరోసా కల్పించే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు. సంక్రాంతి వంటి సంప్రదాయ పండుగలు అన్ని వర్గాలను ఐక్యంగా నిలిపే వేదికలుగా మారుతున్నాయన్నారు. సామాజిక సమైక్యతను పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రజా సంఘాల సహకారంతో ఇలాంటి వేడుకలు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే ప్రశంసించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎమ్మెల్యేకు శాలువాతో ఘనంగా సత్కరించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డాక్టర్ రాంప్రసాద్, రామకృష్ణ, గోదా జాన్ పాల్, గుండాల నగేష్, బాదుగున్నల శ్రీను, చింతిరాల వీరయ్య, ఎమ్ ఐ ఎమ్ కరీముల్లా, లక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కోడెల శివప్రసాదరావు చారిటబుల్ ట్రస్ట్ ఉచిత కంటి వైద్య శిబిరం

నకరికల్లు, జనవరి 16 ప్రభాతవార్త:: నేడు(శనివారం) డాక్టర్ కోడెల శివప్రసాదరావు చారిటబుల్ ట్రస్ట్ శంకర నేత్రాలయం సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. నరరావుపేట పట్టణం కోట సెంటర్ లోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు హాస్పిటల్ ప్రాంగణంలో ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య శిబిరంలో ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు, కళ్ళజోళ్ళు పంపిణీ ఉంటుందన్నారు. దీంతో పాటు అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయించడం జరుగుతుందన్నారు. నరసరావుపేట నియోజకవర్గ ప్రజలతో పాటు పరిసర గ్రామాల పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కోడెల శివరామకృష్ణ కోరారు.

## వెల్దుర్తిలో అంబరాన్ని తాకిన సంక్రాంతి సంబరాలు

### - ముగ్గుల పోటీల్లో మహిళల సందడి

వెల్దుర్తి, జనవరి 16 ప్రభాతవార్త: తెలుగువారి పెద్దపండుగ సంక్రాంతిని పురస్కరించుకుని వెల్దుర్తి మండల కేంద్రంలో పండుగ సంబరాలు అంబరాన్ని తాకాయి. గురువారం మండల కేంద్రంలోని స్థానిక రామాలయం సెంటర్ వద్ద నిర్వహించిన ముగ్గుల పోటీలు చూపరులను విశేషంగా



ఆకట్టుకున్నాయి. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సతీమణి జూలకంటి శోభారాణి ఆధ్వర్యంలో ఈ పోటీలను అత్యంత వైభవంగా నిర్వహించారు. మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా మహిళలు, యువతులు, రంగురంగుల ముగ్గులు వేసి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ



కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు జూలకంటి గౌతమ్‌రెడ్డి దంపతులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. పోటీలో ప్రతిభ కనబరిచిన విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ పోటీలను తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతికి నిలువుటద్దాలని, ఇలాంటి పోటీలు గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.

## సకల దేవతలకు నిలయం గోమాత

సత్తెనపల్లి, జనవరి 16, ప్రభాతవార్త: స్థానిక మెయిన్‌రోడ్డులో ఆర్యవైశ్య చలివేంద్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం గోసంరక్షణ శాలలో కనుమ పండుగ సందర్భంగా ముందుగా గోమాత కు అర్చక స్వాములు వేద మంత్రాలతో పూజా కార్యక్రమం జరిపారు. పూజ అనంతరం గోమాత విశిష్టత, గో ఉత్పత్తుల్లో దాగి ఉన్న ఆరోగ్య సూత్రాలను తెలిపారు. గోవధ నిషేధం అములులో అందరం బాధ్యత వహించాలన్నారు. ఆర్యవైశ్య చలివేంద్రం సంఘం అధ్యక్షుడు బచ్చు వెంకటేశ్వర్లు (కొండలు) దంపతులు, గోశాల అధ్యక్షుడు పెండ్యాల కాశీ మల్లేశ్వరరావు దంపతులు, కమిటీ సభ్యుడు అనేక మంది భక్తులు పాల్గొన్నారు. అనంతరం గోశాల అధ్యక్షుడు పెండ్యాల కాశీ మల్లేశ్వరరావును కనుమ పండుగ సందర్భంగా చిరు సత్కారం చేశారు. నోముల వెంకట రమణ, పెరుమాళ్ల లక్ష్మీ శివన్నారాయణ, పోతుగంటి రామకోటేశ్వరరావు, కాపుగంటి రత్తయ్య, పోతుగంటి నరసింహారావు, రంగా రామారావు, దివ్వెల శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## జనసేన ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

నరసరావుపేట,జనవరి 16 ప్రభాత వార్త :: జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరి యు నరసరావుపేట ఇన్చార్జి సయ్యద్ జిలా ని, టూ టౌన్ సిఐ ప్రభాకర్, పబ్లిక్ ప్రాస క్యూటర్ జీవీఎస్ ప్రసాద్ లు హాజర య్యారు. కమిటీ సభ్యు లు, జనసేన పార్టీ నాయకులు పోటీలను పర్యవేక్షి ంచారు.



32, 33వ వార్డుల్లో 150 మంది పాల్గొన్నారు. 32 వ వార్డులో మొదటి ప్రైజ్ డ్రెస్సింగ్ టేబుల్ మరియు మొదలగు 10 ప్రైజ్ ల వరకు ఇచ్చినారు. 33వ వార్డును మొదటి ప్రైస్ గ్రైండర్ మరియు 10 మొదలు ప్రైసులు ఇచ్చినారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడా అరవింద బాబు, సయ్యద్ జిలాని మాట్లాడుతూ ఈ పోటీలు మన సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పడతాయని తెలిపారు. పోటీల నిర్వహకులకు అభినందనలు తెలిపారు. సంక్రాంత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మండలంలో సంక్రాంతి ఆటల పోటీలు

నకరికల్లు, జనవరి 16 ప్రభాతవార్త : మండలంలో సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని మూడు రోజులపాటు గ్రామాలలో ఆటల పోటీలు ఘనంగా నిర్వహించారు. కుంకలగుంట గ్రామంలో బి.వి.ఆర్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ కమిటీ సభ్యులు షటిల్ బ్యాట్మెంటన్ పోటీలను నిర్వహించారు. ప్రతి ఏడాది గ్రామంలో యువతకు ఇటువంటి పోటీలు నిర్వహిస్తున్ను కమిటీ సభ్యులు చౌడేశ్వర రావు



తెలిపారు. గ్రామ యువత నుండి మంచి స్పందన పోటీలకు లభించిందని, విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, 4వ బహుమతులు అందజేసినట్లు వారు తెలిపారు. మర్రివేముల భద్రయ్య జ్ఞాపకార్థం వీరయ్య, దమ్మవళం వెంకయ్య, మద్దాల సైదులు కుటుంబ సభ్యులు నగదు బహుమతులను అందించినట్లు తెలిపారు. పోటీల్లో విజయవంతం చేసేందుకు సహకారం అందజేసిన గ్రామ పెద్దలకు కమిటీ సభ్యులు షేక్ సైదా, గురవయ్య, సాంబశివరావు, డి.చౌదయ్య, నరసింహారావు లు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ యువతతో కలిసి భవిష్యత్తులోనూ ఇటువంటి ఆటల పోటీలు కొనసాగిస్తామని కమిటీ సభ్యులు వివరించారు.

## గోగులపాడు గ్రామంలో అల్లూరి ప్రైవేట్ హెల్త్ కేర్ సర్వీసెస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

రొంపిచర్ల, జనవరి 16 ప్రభాతవార్త::తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి సందర్భంగా అల్లూరి ప్రైవేట్ హెల్త్ కేర్ సర్వీసెస్ ఆధ్వర్యంలో రొంపిచర్ల మండలం గోగులపాడు గ్రామ సచివాలయం వద్ద ఆదివారం గుంటూరు విజేత హాస్పిటల్ సహకారంతో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు అల్లూరి హెల్త్ కేర్ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ అల్లూరి సుధాకర్ బాబు శుక్రవారం తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ కనుమూరి సుధాకర్, కిడ్నీసాధారణ వ్యాధుల నిపుణులు డాక్టర్ జొన్నలగడ్డ నిహారిక, గ్యాస్ట్రోసాధారణ వ్యాధుల నిపుణులు డాక్టర్ బి.బాలకాసి సిబ్బంది పాల్గొంటారని తెలిపారు. దగ్గు, జలుబు, బిపి, షుగర్ వంటి సాధారణ వ్యాధులతో పాటు గుండె, కిడ్నీ, లివర్, మెదడు, నరములు, ఊపిరితిత్తులు, థైరాయిడ్, గ్యాస్ట్రో సమస్యలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఉచితంగా అవసరమైన వారికి మందులు పంపిణీ చేయడం జరుగుతుంన్నారు. గోగులపాడు పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## 'ఉచిత ఉజ్వల్ పథకంలో అవినీతిని అరికట్టాలి'

నరసరావుపేట, జనవరి 16 ప్రభాతవార్త :: కేంద్ర ప్రభుత్వం గ్యాస్ కనెక్షన్ లేని తెల్ల రేషన్ కార్డు వారికి ఇస్తున్న ఉచిత ఉజ్వల పథకం గ్యాస్ కనెక్షన్ అక్రమ వసూళ్లను అరికట్టాలని పిడియం నాయకులు డిమాండ్ చేశారు. నరసరావుపేట మండలం జొన్నలగడ్డలో ఉజ్వల గ్యాస్ పథకంలో జరుగుతున్న అక్రమాలపై జరిగిన కార్యక్రమంలో పిడియం నాయకులు నల్లపాటి రామారావు, వై వెంకటేశ్వరరావు, బీసీ నాయకులు బాదుగున్నల శ్రీనివాసరావు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల పథకం గ్యాస్ కనెక్షన్ రేషన్ కార్డులో ఉన్న అందరూ వ్యక్తుల ఆధార కార్డు, ఆ కుటుంబంలో ఇప్పుడు వరకు గ్యాస్ కనెక్షన్ లేకపోవడం అర్హత అని పేర్కొన్నారు. ఇటువంటి ఉజ్వల గ్యాస్ పథకం ఉచితంగా ఇవ్వాల్సి ఉండగా ఒక్కో కలెక్షన్ కు రూ.1500 నుండి రూ.2000 వరకు తీసుకుంటున్నారని విమర్శించారు. డబ్బులు చెల్లించకపోతే నెలల తరబడి గ్యాస్ కంపెనీల చుట్టూ తిప్పుతున్నట్లు తెలియజేస్తున్నారు. సాధారణంగా కనెక్షన్ తీసుకోవాలంటే రూ.7000లవరకు అవుతుందని. కాబట్టి పనులు మానుకొని తిరగాల్సి వస్తుందని అర్హులైన వారు చెబుతున్నారని పేర్కొన్నారు. దీం తో గ్యాస్ కంపెనీల పై విచారణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. లబ్ధిదారుల ఎంపిక వారి దగ్గర డబ్బులు వగైరా అన్ని వివరాలు సేకరించి ఈ పథకం లబ్ధిదారులకి న్యాయం చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు చేయాలని కోరుతున్నామని నాయకులు పేర్కొన్నారు.

## 'జనసేన' క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జనసైనికులు

కారంపూడి, జనవరి 16 ప్రభాతవార్త: జనసేన ఆధ్వర్యంలో కారంపూడి బస్టాండ్ సెంటర్లోని వంగవీటి మోహనరంగా విగ్రహం వద్ద మాచర్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ఎస్‌ఎంకే నాయుడు ఆధ్వర్యంలో జనసేన పార్టీ 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను నియోజకవర్గ



సమన్వయకర్త బూసా రామాంజనేయులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తెలగనేని లక్ష్మయ్య, నాయకులు చలవాది సాయి, నాగేంద్రబాబు, కర్ల రిషి, సారధి, కోనేటి వీరాస్వామి, రాఘవ, పెనుగొండ మణి, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## పెదకొదమగుండ్లలో ఘనంగా ముగ్గుల పోటీలు

కారంపూడి, జనవరి 16 ప్రభాతవార్త: కారంపూడి మండలం పెదకొదమగుండ్లలో తెలగవారి వీధిలోని శ్రీకల్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను ఘనంగా



నిర్వహించారు. ప్రథమ బహుమతి బండ్ల ఉదయభాను, రెండో బహుమతి కర్ల ప్రసన్న, మూడో బహుమతి మేడిశెట్టి విజయలక్ష్మి గెలుపొందారు. వీరికి గ్రామపెద్దలు, కమిటీ సభ్యులు బహుమతులు అందజేశారు.

## ఉత్సాహంగా సంక్రాంతి ఆటల పోటీలు

సత్తెనపల్లి, జనవరి 16, ప్రభాతవార్త: సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ఆటల పోటీలు ఉత్సాహంగా సాగాయి. ఫణిదం గ్రామంలోని ఎస్‌బి ఎస్‌ఎం అండ్ ఎన్‌బి ఎస్‌ఎం ట్రస్టు సహకారంతో విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 100 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కబడ్డీ, మ్యూజికల్ నైట్, లెమన్



స్పూన్, ముగ్గులు, కుర్చీలాట, పరుగుపందెం తదితర ఆటల పోటీలు నిర్వహించారు. మహిళలు, చిన్నారులు, రైతులు, యువతీ యువకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించారు. కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం మండల కార్యదర్శి



పెండ్యాల మహేష్, డివైఎఫ్ఐ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు వంగర తులసిరామ్, వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకుడు షేక్ హుస్సేన్, మాజీ డివైఎఫ్ఐ నాయకులు షేక్ విశాంత్ బేగ్, షేక్ కరిముల్లా, షేక్ ముస్తఫా , రైతు సంఘం మండల కార్యదర్శి ముక్కపాటి నరసింహారావు, కౌలు



రైతుల సంఘం మండల అధ్యక్షుడు చలవాది లక్ష్మీనారాయణ, గ్రామ రైతు సంఘం నాయకులు రావూరి పూర్ణచంద్రరావు, విద్యార్థి సంఘం నాయకులు దుగ్గి అమూల్య, ప్రజానాట్యమండలి దుగ్గి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన చిన్నారుల కోలాట ప్రదర్శన గ్రామస్థుల్ని విశేషంగా ఆకట్టుకుంది.

## ముస్లిం మైనారిటీ సోదరులకు విందు

సత్తెనపల్లి, జనవరి 16, ప్రభాతవార్త: కనుమ పండుగ సందర్భంగా సత్తెనపల్లి నియోజకవర్గం



అబ్బూరు గ్రామంలో ముస్లిం మైనారిటీ సోదరులకు విందు ఏర్పాటు చేశారు. రాష్ట్ర తెలుగు యువత నాయకులు మన్నెం శివ నాగమల్లేశ్వరరావు (అబ్బూరు మల్లి)ని అప్యాయంగా సత్కరించారు.

## ఘనంగా శ్రీవారి చక్రస్నానం వేడుక



సత్తెనపల్లి, జనవరి 16, ప్రభాతవార్త: స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస పూజల్లో భాగంగా శ్రీవారిని భక్తవ త్సలుడుగా అలంకరిం చారు. తదుపరి శ్రీవారికి చక్రస్నానం చేయించారు. ఈ చక్రస్నానం వల్ల చర్మవ్యాధులు, అనారోగ్య సమస్యలు ఆర్థిక రుణ బాధతు, మానసిక ఒత్తిడి ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే ఈ వవిత్ర చక్రస్నానం చేసేటపుడు కోరుకుంటే నెరవేరుతాయని చిత్రకవి శ్యాము ఆచార్యులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ధర్మకర్తలు, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

## ధూళిపాళ్ల రామాలయంలో వెండి కిరీటాల బహూకరణ

సత్తెనపల్లి, జనవరి 16, ప్రభాతవార్త: ధూళిపాళ్ల గ్రామంలోని రామాలయంలో ధనుర్మాసాన సంక్రాంతి పండుగను పురస్కరించుకోని సీతారాముల వారికి , లక్ష్మణులవారికి, హనుమంతులవారికి, విఘ్నేశ్వరునికి వెండి కిరీటాలను ఆలయ నిర్మాణ దాతలు బొర్రా కోటేశ్వరరావు నిశ్రీ. ఎం.పీ.పీ. కుమారులైన బొర్రా వెంకట అప్పారావు, బొర్రా సురేష్ బాబు దంపతులు జనసేన పార్టీ కార్యాలయం నుండి గ్రామస్థులతో కలిసి ఊరేగింపుగా బయలుదేరి రామాలయం వద్దకు చేరుకొని వెండి కిరీటాలను ఆలయంలోని విగ్రహాలకు బహుమతిగా ఇచ్చిన ఆలయ దాతలు బొర్రా కుటుంబ సభ్యులుభక్తి పాటలతో, కోలాటలతో దేవుళ్ళ వెండి కిరీటలను ఊరిగింపుగా, కన్నుల పండుగగా తీసుకెళ్లిన బొర్రా కుటుంబం, భక్తి పార్యాశం లో మునిగిన దూళ్లిపాళ్ళ గ్రామం. వెండి కిరీటాల బహుకరణ సందర్భంగా భక్తి శ్రద్దలతో పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఆలయ పూజారులుఈ కార్యక్రమానికి కూటమి నాయకులు, గుంటూరు మాజీ మేయర్ కన్నా నాగరాజు, పార్లమెంటరీ ఉపాధ్యక్షులు దారువూరి నాగేశ్వరావు, వీరవల్లి వంశీ కుమార్ జనసేన పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్





కార్పొరేషన్ డైరెక్టర్, సయ్యద్ జిలాని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అబ్బురు మల్లి తెలుగు యువత, భీమనేని వందనాదేవి పల్నాడు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్, సిబిఎస్ ప్రసాద్ 13వ అదనపు పల్నాడు జిల్లా సెషన్స్ కోర్టు, పెంటల బాలాజీ, బూస రామాంజనేయులు, కూటమి నాయకులు కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు, భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## సంకురాత్రిపాడులో ఘనంగా మహిళల కోలాట ప్రదర్శన

నాదెండ్ల, జనవరి 16, ప్రభాతవార్త: సంకురాత్రిపాడులో సంక్రాంతి సందర్భంగా మహిళలు సంప్రదాయ కోలాట ప్రదర్శనతో పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహంగా మార్చారు.. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ మహిళలను అభినందించారు. సంక్రాంతి సందర్భంగా



ప్రాముఖ్యత, సంప్రదాయాల గొప్పతనం గురించి వివరించారు. ఈసందర్భంగా మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ, సంక్రాంతి అంటేనే రైతుల పండుగ అని , ఈ పండక్కి చేస్తున్న సందడి చూస్తే చాలా సంతోషంగా ఉందన్నారు. మీ అందరినీ, మీ కుటుంబాలను భగవంతుడు ఆశీర్వదించాలని, మీ కుటుంబాలన్నీ చల్లగా ఉండాలని తాను భగవంతుడిని కోరుకుంటున్నానని తెలిపారు. తొలుత తోట రాము ఇంట్లో వారి తల్లిదండ్రులు వెంకటసుబ్బయ్య, అన్నపూర్ణమ్మల చిత్రపటాలకు మర్రి రాజశేఖర్ ఘననివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తోట రాము, మామిళ్లపల్లి వాసు, మామిళ్లపల్లి పెద్దపోతురాజు, చిన్నపోతురాజు, గరికపాటి సుబ్బారావు, కెల్లంపల్లి నారాయణ, మురుకుట్ల సీతారామయ్య, మామిళ్లపల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదంలో బైకును ఢీకొట్టిన ఎస్ఐ కారు : ఒకరి మృతి

చిలకలూరిపేట, జనవరి 16, ప్రభాతవార్త: సంక్రాంతి పండుగ రోజున ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. ఒక పోలీసు అధికారి చిలకలూరిపేట మండలం పోతవరం గ్రామంలోని వైఎస్సార్ విగ్రహం



సమీపంలో దండ వీరయ్య పాల కేసులతో బైక్‌పై వస్తుండగా, ఎర్రగొండపాలెం ఎస్ఐ కారులో వస్తూ ఆ బైక్‌ను ఢీకొట్టారు. తీవ్రగాయాలు పాలైన దండా వీరయ్య (63) చిలకలూరిపేటలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా 'త్రిపురనేని' జయంతి

చిలకలూరిపేట, జనవరి 16, ప్రభాతవార్త: స్థానిక జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో గార్డ్స్ కార్యాలయంలో హేతువాది, రచయిత, సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధుడు త్రిపురనేని రామస్వామి చౌదరి జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రముఖ సాహితీ విమర్శకుడు డాక్టర్ పివి సుబ్బారావు, స్థాని జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి బొంత అజయ్‌బాబు,



త్రిపురనేని వ్యక్తిత్వం, సాహితీ సేవను వివరించారు. తొలుత త్రిపురనేని చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో గార్డ్స్ ఉపాధ్యక్షుడు గేరా యాకోబు, కార్యదర్శి పొనుగుబాటి బుల్లిబాబు, డాక్టర్ చుక్కా విన్సెంట్ పాల్, తియ్యగూర ప్రతాపరెడ్డి, సిద్ధాంతి కరిముల్లా, మాజీ ఎజిపి దాసరి చిట్టిబాబు, బాషా, నలమాల దానయ్య, బాజీ, దార్ల బుజ్జిబాబు, జెర్రిపోతుల బుల్లిబాబు, బత్తుల విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## యల్లమందయ్య మృతికి 'మర్రి' సంతాపం



చిలకలూరిపేట, జనవరి 16, ప్రభాతవార్త: మాజీ ఎమ్మెల్యే దివంగత సోమేపల్లి సాంబయ్య ముఖ్య అనుచరుడు పోతు రాజు యల్లమందయ్య మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ యల్లమందయ్య గృహానికి చేరుకుని ఆయనకు నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రంధి ఆంజనేయులు, ఇమ్మడి జనకీపతి, నిడమానూరు హనుమంతరావు తదితరులు ఉన్నారు.

## 'జనసేన' నేతల నివాళి



చిలకలూరిపేట, జనవరి 16, ప్రభాతవార్త: మాజీ ఎమ్మెల్యే దివంగత సోమేపల్లి సాంబయ్య అనుచరుడు యల్లమందయ్య మృతికి జనసేన నేతలు నివాళులర్పించారు. చిలకలూరిపేట జనసేన పార్టీ సమన్వయకర్త తోట రాజా రమేష్, టిడిపి సీనియర్ నేత కొమరవెల్లిపాడు సొసైటీ మాజీ చైర్మన్ తోట బ్రహ్మ స్వాములు, కాపు నాయకులు తేజో మూర్తి, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మునీర్ హసన్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్మీ డే

సత్తెనపల్లి, జనవరి 16, ప్రభాతవార్త: దేశ గౌరవానికి ప్రతీకలు సైనికులేనని అమరావతి సేవా సంస్థ అధ్యక్షుడు గొల్లపల్లి వీరాంజనేయులు అన్నారు. గురువారం భారత సైనిక దినోత్సవం సందర్భంగా అమరావతి సేవాసమితి ఆధ్వర్యంలో సత్తెనపల్లి పట్టణానికి చెందిన భారత జవాన్ పాటిబండ్ల అనుపమ్ కుమార్ ని ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించడం జరిగింది. ఈ సందర్భంగా



వీరాంజనేయులు మాట్లాడుతూ దేశ ఐక్యత, సార్వభౌమాధికారం, సమగ్రతను కాపాడడంలో భారత సైన్యం ఎల్లప్పుడూ దృఢంగా నిలుస్తుందని పేర్కొన్నారు. మన సైనికులు మన సరిహద్దులను కాపాడుతూ విపత్తులు మరియు మానవత సంక్షోభాల సమయంలో కీలకమైన సహాయాన్ని అందిస్తున్నారని దేశం కోసం సైనికులు చేస్తోన్న త్యాగాలను గుర్తిస్తూ ప్రతి సంవత్సరం జనవరి 15న ఇండియన్ ఆర్మీ డేను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సమితి కార్యదర్శి పాడిబండ్ల రవి రాజా, నాగమల్లేశ్వరరావు, షారోన్ కుమార్, గోపి, బాబు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరిలో మంత్రి లోకేష్ బిజీబిజీ

మంగళగిరిలో మగువ హ్యాండ్లూమ్స్ ప్రారంభం.....

మంగళగిరి ప్రీమియర్ లీగ్ క్రికెట్ మ్యాచ్‌లో సందడి చేసిన మంత్రి నారా లోకేష్











## పేద బ్రాహ్మణులకు నూతన వస్త్రాల పంపిణీ

నరసరావుపేట, జనవరి 16, ప్రభాతవార్త: నరసరావుపేట బ్రాహ్మణ సేవా సంఘం కార్యాలయంలో శుక్రవారం పేదల బ్రాహ్మణులకు నూతన వస్త్రాలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రముఖ న్యాయవాది శ్రీగిరిరాజు నాగేశ్వరరావు ఆర్థికసాయం అందించారు. నరసరావుపేటతోపాటు పరిసర ప్రాంత గ్రామాల పేద బ్రాహ్మణులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అధ్యక్షుడు ముత్తనపల్లి ప్రసాద్, ఆడిటర్ కుమార్, పురుషోత్తం మధుసూదనరావు, ఫణిధర్ శర్మ హాజరయ్యారు. సభా కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ, బ్రాహ్మణ సేవా సంఘం తరపున ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రతినెలా నిర్వహిస్తామని సేవా సంఘం సభ్యులు సహకరించాలన్నారు. న్యాయవాది నాగేశ్వరరావు మాట్లాడుతూ, అనేక మంది విద్యార్థులకు ఫీజులు చెల్లిస్తున్నారని తెలిపారు. చిరు వ్యాపారులు చేసుకునే వారికి ఆర్థికసాయం కూడా చేస్తున్నారని అన్నారు. ఇలాంటి వారు ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. గిరిరాజు నాగేశ్వరరావు మాట్లాడుతూ, చలికాలాన్ని దృష్టిలో పెట్టుకుని ఉడతా భక్తిగా దుప్పట్లు పంచుతున్నామని తెలిపారు. కార్యక్రమం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# రేపల్లెలో ప్రభుత్వం ప్రోత్సహిస్తేనే పర్యాటక రంగం అభివృద్ధి

5వపేజీ తరువాయి

భట్టిప్రోలులో క్రీస్తు పూర్వం 3వ శతాబ్దంలో బుద్ధుని ధాతువులపై ధాతుగర్భ స్థూపాన్ని నిర్మించారు. దక్షిణ భారత దేశంలో తొలి బౌద్ధ సంస్కృతికి నిదర్శనంగా ఇక్కడ లభించిన శాసనాలు బ్రాహ్మీలిపి పరిణామ



క్రమాన్ని తెలియజేస్తున్నాయి. భారతీయ లిపుల పరిణామ క్రమాన్ని అర్థం చేసుకోవడానికి భట్టిప్రోలు లిపి కీలకమైంది. ఇక్కడ లభించిన బుద్ధుని అవశేషాలు, శిల్పాలు, శిలా పేటికలు చెన్నై ఎగ్మోర్ మ్యూజియంలో, బుద్ధుని ధాతువులు ముంబైలోని గ్లోబల్ విపశ్యన పగోడాలో ఉన్నాయి. స్ఫటిక శిలాపేటికలు, బంగారు, వెండి పేటికలు లభించాయి. 1870 సంవత్సరంలో బ్రిటీష్ పురావస్తు శాస్త్రవేత్తలు భట్టి ప్రోలు బౌద్ధ స్థూపాన్ని కనుకొన్నారు. 1892 సంవత్సరంలో అలెక్సాండర్ రే తవ్వకాలు జరిపారు. రాజధాని ప్రాంతంలోని అమరావతి బౌద్ధ స్థూపం కంటే భట్టిప్రోలు బౌద్ధ స్థూపం పురాతనమైనది. శాతవాహన, ఇక్ష్వాకుల కాలంలో భట్టిప్రోలులో బౌద్ధప్రాబల్యం కొనసాగింది. ప్రస్తుతం భట్టిప్రోలు బౌద్ధ స్థూపం భారత పురావస్తు శాఖ ఆధీనంలో ఉంది. నాడు ఇక్కడి నుంచి చెన్నై, ముంబై ప్రాంతాలకు తరలించిన బౌద్ధ అవశేషాలు, ధాతువులు, శిల్పాలు, శిలాపేటికలను తిరిగి తెప్పించి భట్టిప్రోలులోనే మ్యూజియం ఏర్పాటు చేయాలనే ప్రజల చిరకాల వాంఛ నెరవేరడంలేదు. పర్యాటక రంగం అభివృద్ధికి అవసరమైన చర్యలు ప్రభుత్వ అధికారులు తీసుకోవాల్సి ఉంది. యంత్రాల సహాయం లేకుండానే చేతులతో మగ్గాలపై వస్త్రాలు నేసే కుటీర పరిశ్రమకు రేపల్లె నియోజకవర్గం ప్రసిద్ధి చెందింది. పత్తి, పట్టు, ఉన్ని వంటి ముడిసరుకులను వినియోగించి పంచెలు, చీరలు, లుంగీలు, ఫ్యాషన్ ఉపకరణాలకు సంబంధించి సాంప్రదాయ వస్త్రాలను చేనేత కార్మికులు తయారు చేస్తున్నారు. చేనేత పరిశ్రమ తీరు తెన్నులను ప్రత్యక్షంగా వీక్షించేందుకు పర్యాటకులకు అవకాశం ఏర్పడగలదు. సముద్ర తీరం వెంట కృష్ణా, బాపట్ల జిల్లాల పరిధిలో 5 వేల హెక్టార్ల మేర తెల్లమడ, నల్లమడ, పొన్న, దుడ్డుపొన్న తదితర రకాలు కలిగిన మడ చెట్లు పెరుగుతున్నాయి. నిజాంపట్నం మండలంలోని కొత్తపాలెం నుంచి మడ అడవుల వద్దకు చేరి మత్స్యకారులు చేపల వేట చేస్తున్నారు. మడ అడవుల మధ్య బోటు షికారు ఏర్పాటు చేస్తే ప్రయాణీకులకు ఆహ్లాదకరంగా ఉంటుంది. రూ.71 కోట్ల వ్యయంతో నిర్మించిన పెనుమూడి-పులిగడ్డ వారధి కారణంగా 216 జాతీయ రహదారి మార్గం అందుబాటులోకి వచ్చింది. కృష్ణా జిల్లాలోని మచిలీపట్నం మంగినపూడి బీచ్, కృష్ణానది సముద్రంలో కలిసే హంసలదీవి ప్రాంతం, మోపిదేవిలో ప్రసిద్ధి చెందిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం, 1487 సంవత్సరంలో కృష్ణా జిల్లాలోని శ్రీకాకుళంలో శ్రీకృష్ణదేవరాయలు విడిది చేసినప్పుడు స్వప్నంలో విష్ణుమూర్తి దర్శనమిచ్చి రచన చేయాల్సిందిగా ఆదేశించడంతో ఆముక్తమాల్యద రచనకు శ్రీకారంచుట్టిన శ్రీకాకుళాంధ్ర మహావిష్ణువు దేవాలయంలో విష్ణువుకు మీసాలు ఉండటం విశేషం. పర్యాటకరంగం అభివృద్ధికి అవసరమైన చారిత్రాత్మక అంశాలు ఎన్నెన్నో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వ స్పందించాలని పర్యాటకులు కోరుతున్నారు.

## నకిలీ పత్రాలతో మోసగించాడంటూ షేక్ జలీల్ పై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు

**మంగళగిరి, జనవరి 16, ప్రభాతవార్త:** నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ జలీల్ తమకు చెందిన విలువైన భూములను నకిలీ పత్రాలు సృష్టించి నకిలీ రిజిస్ట్రేషన్ చేయించాడని, పలువురు బాధితులు వాపోయారు. ఈ మేరకు వారంతా



మంగళగిరి గ్రామీణ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా షేక్ బాబు తో పాటు మరి కొందరు మాట్లాడుతూ ఓ ఆస్తికి సంబంధించి 56 మంది వారసులు ఉండగా వారిలో కేవలం ముగ్గురు నే వారసులుగా చూపి నకిలీ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ తో పాటు మరికొన్ని ఇతర నకిలీ ధృవీకరణ పత్రాలను సృష్టించాడని ఆరోపించారు. ఒక జాతీయ పార్టీ కార్యాలయ నిర్మాణానికి కొనుక్కున్న పది ప్లాట్లకు షేక్ జలీల్ అనే వ్యక్తి దొంగ రిజిస్ట్రేషన్ చేయించాడని, మోసపూరిత మాటలతో నమ్మించి సంతకాలు చేయించుకొని తమ ఆస్తులను నకిలీ రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని తెలిపారు. మంగళగిరి చినకాకాని పరిధిలోని సర్వే నెంబర్ 182 / 1 కు సంబంధించిన భూమికి కూడా ఇదే విధంగా నకిలీ ధ్రువీకరణ పత్రాలు సృష్టించి మోసగించాడని తెలిపారు. జలీల్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. పలువురు బాధితులతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు గ్రామీణ పోలీస్ స్టేషన్ కు చేరుకొని ఫిర్యాదు అందించారు.

## మంగళగిరిలో మగువ హ్యాండ్లూమ్స్ షోరూమ్‌ను ప్రారంభించిన మంత్రి లోకేష్

**మంగళగిరి, జనవరి 16, ప్రభాతవార్త** పాత మంగళగిరి 26వ వార్డులో జగ్గారపు వివేక్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన మగువ హ్యాండ్లూమ్స్ షోరూమ్ ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ కు నిర్వాహకులు, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి షోరూమ్ ను మంత్రి ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేశారు. చేనేత చీరలను కొనుగోలు చేశారు. అనంతరం అందరితో కలిసి మంత్రి ఫోటోలు



దిగారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావుతో పాటు పలువురు స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా అథ్లెటిక్స్‌లో ఎస్ఆర్ఎం వర్సిటీకు 3 బంగారు పతకాలు

**మంగళగిరి, జనవరి 16, ప్రభాతవార్త:** ఈనెల 12 నుంచి 15వ తేదీ వరకు మంగుళూరులోని రాజీవ్ గాంధీ హెల్త్ యూనివర్సిటీలో జరిగిన 85వ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో



ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ మూడు బంగారు పతకాలు కైవసం చేసుకుంది. యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు ఆదిత్య, అనామిక, ముబాసినా మొహమ్మద్‌లు అద్భుతమైన క్రీడా పటిమను కనబరిచి గోల్డ్ మెడల్స్ సాధించినట్లు యూనివర్సిటీ స్పోర్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ సుస్మితా సింగ్ పేర్కొన్నారు. మంగళూరులోని రాజీవ్ గాంధీ హెల్త్ యూనివర్సిటీలో ఈనెల 12 నుంచి 15వ తేదీ వరకు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ అథ్లెటిక్స్ పోటీలు జరిగాయి. దేశం నలుమూలల నుంచి 50 కి పైగా యూనివర్సిటీలు పోటీలకు హాజరయ్యాయి. ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ నుంచి పోటీలకు హాజరైన ఆదిత్య 74.43 మీటర్ల పొడవున జావలిన్ త్రో విసిరి ప్రథమ స్థానంతో గోల్డ్ మెడల్ దక్కించుకున్నాడు. మరో విద్యార్థిని అనామిక హెప్తాథాన్ పోటీలో 5158 పాయింట్లతో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. మరో క్రీడాకారిణి ముబాసినా మహమ్మద్ లాంగ్ జంప్ లో 6.15 మీటర్లు స్కోర్ చేసి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకొని గోల్డ్ మెడల్ ను సొంతం చేసుకుందని స్పోర్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ సుస్మిత సింగ్ పేర్కొన్నారు. అఖిలభారతి ఇంటర్ యూనివర్సిటీ అథ్లెటిక్స్ లో తొలిసారి గోల్డ్ మెడల్స్ సాధించిన ఈ ముగ్గురిని యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణ న్, వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ సతీష్ కుమార్, రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్ కుమార్ తదితరులు అభినందించారు.

## దత్తపీఠం దర్శించుకున్న ఎమ్మెల్సీ ఆలపాటి దంపతులు

**తెనాలి టౌన్ జనవరి16(ప్రభాతవార్త):** మండల గ్రామం పెదరావూరులో వేంచేసిన గణపతి సచ్చిదానంద ఆశ్రమం(దత్తపీఠం)నందు సంక్రాంతి పండగ సందర్భంగా, శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని అవధూత దత్త పీఠాధిపతి, పరమ పూజితులు శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీని సతీసమేతంగా కలసి ఆశీస్సులు తీసుకున్న శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ సతీమణి మాధవి. ఈ సందర్భంగా సంక్రాంతి పండుగ పురస్కరించుకొని, దత్తపీఠంలో జరిగిన సంక్రాంతి వేడుకల



గురించి ప్రత్యేక పూజల గురించి గణపతి సచ్చిదానంద స్వామీజీ వివరించారు. అలాగే ప్రతి సంవత్సరం దత్తపీఠం దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు అందుకోవటం ఆనవాయితీగా వస్తుందని అదే క్రమంలో ఈ సంవత్సరం కూడా స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు అందుకున్నానని ఈ సందర్భంగా ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో పాడిపంటలతో పండుగను ఘనంగా జరుపుకోవాలని, ఎంఎల్సి ఆలపాటి పేర్కొన్నారు.

## 2026 కేఎఫ్‌సీ క్రిస్పీ అవర్స్

**విజయవాడ, జనవరి 16, ప్రభాతవార్త :** కేఎఫ్‌సీ క్రిస్పీ అవర్స్ ఆఫర్‌తో 2026 సంవత్సరం అద్భుతమైన ప్రారంభంతో చికెన్ ప్రియులు ఇప్పుడు ఐదు జ్యూసీ, క్రిస్పీ, పెరి పెరి చికెన్ లెగ్ పీస్‌లను ఆస్వాదించవచ్చు. ఇది పరిపూర్ణంగా మసాలాలు దట్టించి, కేఎఫ్‌సీ ప్రత్యేకమైన రుచితో నిండి ఉంటుంది. నోరూరించే ఈ ఆఫర్ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలోని అన్ని కేఎఫ్‌సీ రెస్టారెంట్లలో, ఉదయం 11 నుంచి సాయంత్రం 7 వరకు కేవలం డైన్‌ఇన్‌కు మాత్రమే అందుబాటులో ఉంది. కేఎఫ్‌సీ అభిమానులు డైన్‌ఇన్ చేస్తున్నప్పుడు వేచి ఉండే అవసరాన్ని తప్పించుకునేందుకు, తమ అద్భుతమైన ఆహారాన్ని నేరుగా ఆస్వాదించేందుకు కేఎఫ్‌సీ యాప్‌లో ప్రీఆర్డర్ కూడా చేయవచ్చు.

## అలరించిన మహిళల కోలాటం

**పొదిలి, జనవరి 16, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో కొనకనమిట్ల శివాలయ ఆవరణలో సంక్రాంతి సందర్భంగా గురువారం రాత్రి నటరాజ కళా నాట్యమండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళల కోలాటం ఎంతో ఆకట్టుకుంది. భక్తి పాటలతో పాటు, సినిమా పాటలతో నృత్య కోలాటం వీక్షకులను అలరింప చేసింది. కర్నూలు జిల్లా కోసిగి మండలం చెందిన కోలాటం పంతులు వీరాంజి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సానాల వీర నారాయణ, వి.ప్రసాద్‌రావు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## బజాజ్ జనరల్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ ఫీటల్ ఫ్లొరిష్

**విజయవాడ, జనవరి 16, ప్రభాతవార్త :** బజాజ్ జనరల్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ ఫీటల్ ఫ్లొరిష్‌ను ఆవిష్కరించింది. ఆ క్రమంలో బజాజ్ జనరల్ ఇన్సూరెన్స్ డైరెక్టర్ డాక్టర్ తపన్ సింఘేల్ మాట్లాడుతూ ఇది ఫీటల్ హెల్త్ కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఇన్సూరెన్స్ రైడరని చెప్పారు. అధునాతన ఇన్ యుటెరో విధానాలు మరియు సాంప్రదాయక మెటర్నిటీ ఇన్సూరెన్స్ పరిధిలో లేని అధిక రిస్క్ ఉన్న గర్భధారణల కోసం ఆర్థిక సహాయాన్ని అందిస్తుందన్నారు. రైడర్ వారి ఫ్లాగ్‌షిప్ ప్రోడక్టులు అయిన "మై హెల్త్ కేర్ ప్లాన్" మరియు "హెల్త్ గార్డ్"తో పాటు అందిస్తుందన్నారు.

## ప్రమాదకరంగా ఏబీసీలో నీటి సరఫరా

**బల్లికురవ, జనవరి 16, ప్రభాతవార్త :** అద్దంకి బ్రాంచ్ కాలువకు ప్రమాదకరంగా నీటి సరఫరా కొనసాగుతుంది. 32వ మైలు వద్ద శుక్రవారం 1100 క్యూసెక్కుల నీటి సరఫరా కొనసాగుతుండడంతో కాలువ కట్టల అంచులు తాకుతూ నీరు దిగువకు వెళ్తుంది. ఇదే పరిస్థితి కొనసాగితే కట్టలు బలహీనంగా ఉన్న చోట్ల గండ్లు పడే ప్రమాదం ఉంది. ఏబీసీ పరిధిలోని మేజర్లలో అవసరం లేకపోయినా నీటి విడుదల కొనసాగుతున్న కారణంగా ఎంతో విలువైన సాగర్ జలాలు వృధాగా వాగుల పాలవుతున్నాయి.

# కొల్లిపరలో అలరించిన సంక్రాంతి సాంస్కృతిక సంబరాలు

**కొల్లిపర, జనవరి 16, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొల్లిపరలోని ఆవుతు రామిరెడ్డి జూనియర్ కళాశాలలో గాదె సుబ్బారెడ్డి కళా వేదికపై 14,15 తేదీలలో శ్రీ కళా నిలయం నిర్వహించిన సంక్రాంతి సాంస్కృతిక సంబరాలు అలరించాయి. అద్దేపల్లి ఆరాధ్యుల ప్రఖ్య ఆర్ట్స్ (తెనాలి) ప్రదర్శించిన 'ఎవరు' అనే సాంఘిక నాటిక ప్రేక్షకులను ఆకట్టుకుంది. భీమవరపు తాతిరెడ్డి, గుదిబండి తిరుమలరెడ్డి స్మారక కళా ప్రాంగణంలో కొల్లిపర మండల స్థాయిలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గుదిబండి చినవెంకటరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు. శ్రీ విజయదుర్గ నృత్యాలయ నృత్యగురువు ఆరాధ్యుల తేజస్వి ప్రఖ్య శిష్యబృందం ప్రదర్శించిన సెమీ క్లాసికల్, జానపద నృత్య ప్రదర్శనలు, కొల్లిపర ఎఆర్ఆర్ జూనియర్ కళాశాల, వివేకా హైస్కూల్ విద్యార్థుల ప్రత్యేక నృత్య







ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. రంగవల్లి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అద్దేపల్లి లక్ష్మణశాస్త్రి, లీలామోహన్, జొన్నలగడ్డ పేరిరెడ్డి, జొన్నల అమ్మిరెడ్డి, గుదిబండి శ్రీనివాసరెడ్డి, కొల్లి పూర్ణారెడ్డి, బొమ్మారెడ్డి ప్రభాకరరెడ్డి, గుదిబండి మహేశ్వరరెడ్డి, ఆరిమండ పెదనాగిరెడ్డి, అన్నవరపు రమేష్, ఆరిమండ శివశంకరరెడ్డి, భీమవరపు శివకోటిరెడ్డి, జొన్నల శ్రీనివాసరెడ్డి, జొన్నల వెంకటసుబ్బారెడ్డి, వంగా లక్ష్మారెడ్డి, మున్నంగి నాగిరెడ్డి, బొంతు గురవారెడ్డి, జొన్నల శ్రీనివాసరెడ్డి, మడుసు వెంకటరెడ్డి, భీమవరపు శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను ప్రోత్సహించడమే లయన్స్‌క్లబ్‌ల ధ్యేయం

### లయన్స్ స్వర్ణపురి మహిళ అధ్యక్షురాలు ఝాన్సీరాణి

**పొన్నూరు, జనవరి 16, ప్రభాతవార్త:** మహిళలను ప్రోత్సహించడమే ధ్యేయంగా లయన్స్ క్లబ్‌లు పనిచేస్తున్నాయని లయన్స్‌క్లబ్ స్వర్ణపురి మహిళ అధ్యక్షురాలు బేతాళ ఝాన్సీ రాణి అన్నారు. స్థానిక



సాయినగర్‌లోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరం వద్ద సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. రంగవల్లులు తీర్చిదిద్దేందుకు పెద్ద ఎత్తున మహిళలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాణి మాట్లాడుతూ మహిళను ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతులను అందజేసినట్లు చెప్పారు. క్లబ్ ఆధ్వర్యంలో మహిళాభివృద్ధికి, మహిళల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్నామన్నారు. తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేందుకే ముగ్గుల పోటీలను నిర్వహించామన్నారు. మహిళలు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు. రానున్న కాలంలో మహిళలకు వివిధ రకాల పోటీలు నిర్వహిస్తామన్నారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు వేసిన ముగ్గులు ఎంతో అందంగా, ఆకర్షణీయంగా ఉన్నాయన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.శబలాదేవి, ఎం.అమరేశ్వరి, జి.కృష్ణకుమారి, బి.ఉమాకుమారి, పి.నిర్మలాదేవి, బి.నాగమంజరి, పి.శేషుకుమారి, టి.శ్రీలక్ష్మి, పి.లక్ష్మీకుమారి, జి.శోభా కలూష, కె.విజయలక్ష్మి, మన్నవ అనసూయాదేవి తదితరులు పాల్గొన్నారు.

## గోపూజ విశేష ఫలితాన్నిస్తుంది

### అర్చకస్వామి అగ్నిహోత్రం కృష్ణ ప్రసాద్

పొన్నూరు, జనవరి 16, ప్రభాతవార్త: గోపూజ విశేష ఫలితాన్నిస్తుందని ప్రముఖ అర్చకస్వామి అగ్నిహోత్రం కృష్ణ ప్రసాద్ అన్నారు. పట్టణంలోని శ్రీ సహస్రలింగేశ్వర స్వామి, శ్రీ వీరాంజనేయస్వామివారి దేవాలయ ప్రాంగణంలో కనుమ పండుగను పురస్కరించుకొని గోపూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ గోవు శరీరంలో సమస్త దేవతలు, పితృదేవతలు ఉంటారని, అందుచేత గోపూజ చేయడం ద్వారా అందరి ఆశీస్సులు పొందవచ్చని చెప్పారు. గోవును సేవించడం, ఆహారం సమర్పించడం వల్ల గ్రహ దోషాలు తొలగిపోతాయని, గోపూజ చేయడం ద్వారా పాపాలు తొలిగిపోతాయని, పుణ్యం వస్తుందని పురాణాల ద్వారా తెలుస్తుందన్నారు. గోవులకు తృప్తిగా ఆహారము పెడితే సమస్త దేవతలకు ఆహారము తృప్తిగా పెట్టినంత పుణ్యఫలము కలుగుందన్నారు. మనసార నమస్కరిస్తే సమస్త దేవతలకు నమస్కరించినంత పుణ్యము వస్తుందని వివరించారు. గోమాతకు ప్రదక్షిణ చేస్తే భూమండలము



అంతా ప్రదక్షిణము చేసినంత ఫలితముంటుందన్నారు. ఈ సందర్భంగా గోవులకు పరిశుభ్రంగా స్నానము చేయించి పసుపు, కుంకుమ, వస్త్రాలతో భక్తిశ్రద్ధలతో పూజించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండల ఛైర్మన్ గుప్తా, అర్చకస్వామి వేదాంతం నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కొల్లిపర, జనవరి 16, ప్రభాతవార్త:** ప్రజలు అపరిచిత లింకులను క్లిక్ చేసి మోసపోరాదని సోషల్ మీడియా వేదకగా కొనసాగుతున్న సైబర్ మోసాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని కొల్లిపర ఎస్ఐ ఎన్.సి.ప్రసాద్ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ అత్యాశతో సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో చిక్కుకోవద్దని చెప్పారు. వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్‌మీడియా మాధ్యమాలలో ప్రచారమయ్యే అనుమానస్పద లింకుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. గత కొన్ని రోజులుగా డబ్బుపై ఆశ కలిగించి ఆకర్షితులయ్యే పన్నాగాలను నేరగాళ్ళు పన్నుతున్నందున మోసపోరాదని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇటువంటి లింకులపై క్లిక్ చేస్తే వ్యక్తిగత సమాచారం సైబర్ నేరగాళ్ళకు చేరుతుందని ఆయన గుర్తు చేశారు. ఉచిత బహుమతులు, నగదు పొందేందుకు బ్యాంకు వివరాలు, ఒటిపి చెప్పాలని అడుగుతారని అప్పుడు ఎటువంటి వివరాలు వెల్లడిచేయరాదని ఎస్ఐ ప్రసాద్ చెప్పారు. ఆన్‌లైన్ మోసాలకు గురైన వారు వెంటనే 1930 హెల్ప్‌లైన్ నెంబరుకు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు.



## అబ్బుర పరిచిన ముత్యాల ముగ్గు

వట్టిచెరుకూరు, జనవరి 16, ప్రభాతవార్త: మండలంలోని మేజర్ పంచాయితీ ముట్లూరు గ్రామానికి చేసిన ఓ మహిళ సంక్రాంతి పర్వదినం సందర్భంగా తన ఇంటి ముందు వేసిన ముత్యాల ముగ్గు గ్రామస్తులను





అబ్బురపరిచింది. వివరాల్లోకెళితే ముట్లూరు గ్రామానికి చెందిన మొవ్వ అనూష్య మనోహర్ ఇంజనీరింగ్ కోర్సు ను పూర్తి చేసి గత రెండు సంవత్సరాల నుండి హైదరాబాద్ లో ప్రవేట్ ఉద్యోగం చేస్తుంది. సంక్రాంతి పర్వదినం సందర్భంగా తన కుటుంబ సమేతంగా హైదరాబాద్ నుండి ముట్లూరు వచ్చింది. సంక్రాంతి పర్వదినాన తమ ఇంటి ముందు పండుగ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడే విధంగా వివిధ రంగులతో వేసిన ముగ్గు గ్రామస్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నేత గొట్టిముక్కల సుబ్బారావు తో పాటు పలువురు టిడిపి నేతలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంక్రాంతి పండుగ సంస్కృతీ సంప్రదాయాలను తమ జీవన శైలిలో అలవర్చుకోవాలని, సాంకేతికతతో పాటు నైతికతను పెంపొందించుకోవాలని సూచించారు. సంప్రదాయాలు మరుగున పడుతున్న ఈ కాలంలో పండుగలే సాంప్రదాయాల పరిరక్షణ సాధనాలని వివరించారు. గ్రామములో అనూష్య మనోహర్ వేసిన ముగ్గు సంక్రాంతి సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పడుతుందన్నారు. ముగ్గులో ఎర్ర చీర, పచ్చ జాకెట్ తో మహిళ ఆకారం, మధ్యలో పొంగే పాలకొండ, ప్రక్కన చెరుకు గడలతో వేసిన భారీ ముత్యాల ముగ్గు తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించి పలువురి మన్ననలను పొందిందన్నారు. ఇదే ముగ్గులో గాలిపటాలు, హరిదాసులు, గోవుల బొమ్మల ను కూడా చిత్రీకరిస్తే ఇంకా బాగుండేదని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పండుగ సందర్భాల్లో మహిళలు ఇలాంటి ముగ్గులు వేసి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించడం అలవాటు చేసుకోవాలని సూచించారు. సంక్రాంతి ముగ్గులు పండుగ శోభను పెంచుతాయని, ఇంటికి అందాన్నిస్తాయని, పండుగ వాతావరణాన్ని ప్రతిబింబిస్తాయని తెలియజేశారు. ఇలాంటి మహిళలను తోటి మహిళలు ఆదర్శంగా తీసుకొని ముగ్గులలో నైపుణ్య ప్రతిభను చాటాలని కోరుతూ మొవ్వ అనూష్య మనోహర్ ను ప్రత్యేకంగా అభినందించారు.

## నేడు వేముల రోహిత్ 11వ వర్ధంతి

**గుంటూరు విద్య జనవరి 16 ప్రభాతవార్త:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో దోపిడీ కుల మాఫియా ఆర్ఎస్ఎస్, .ఏబీవీపీ,. బీజేపీ నేతలు చేసిన తీవ్ర మైన కుల వేధింపులు, అణిచివేత వలన మృతి చెందిన దళిత బహుజన విద్యార్థి ఉద్యమ గళం డాక్టర్: బి. ఆర్. అంబేద్కర్ వాది రోహిత్ వేముల చక్రవర్తి 11 వ వర్ధంతి సందర్భంగా జరిగే సంస్మరణ నివాళి కార్యక్రమం నకు దళిత బహుజన పార్టీ నాయకులు ప్రతినిధులు, దళిత ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకావాలని దళిత బహుజన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ పేర్కొన్నారు.

## బీబీజీలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**గుంటూరు విద్య , జనవరి 16, ప్రభాతవార్త :** బిల్డింగ్ బ్లాక్స్ గ్రూప్ (బీబీజీ) నందు సంక్రాంతి పండుగ వేళ సంక్రాంతి సంబరాలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా సంస్థ తమ వినియోగదారులకు అదిరిపోయే కానుకలను ప్రకటించింది. "ఫ్రీ రిజిస్ట్రేషన్ నుండి ఫ్రీ ప్లాట్ వరకు" పేరుతో నిర్వహించిన ప్రత్యేక క్యాంపెయిన్‌లో భాగంగా భారీ లక్కీ డ్రాను నిర్వహించి విజేతలను ప్రకటించింది. ఈ డ్రాలో మాచర్లకు చెందిన వి. కిరణ్ అదృష్ట విజేతగా నిలిచారు. బీబీజీ సీఎండీ ఎం.వి. మల్లికార్జున్ రెడ్డి చేతుల మీదుగా విజేతకు బహుమతి ప్రధానం గావించారు. బెవర్లీ హిల్స్ కాజాలో 30 లక్షల విలువైన 133.33 చదరపు గజాల ప్లాట్‌ను ఉచితంగా అందజేశారు.

## సంగీత సద్గురు శ్రీత్యాగబ్రహ్మ ఆరాధన సంగీత మహోత్సవాలు

**గుంటూరు కల్చరల్, జనవరి 16, ప్రభాతవార్త :** స్థానిక లక్ష్మీపురంలోని శ్రీత్యాగరాజ కళావేదికపై గాయత్రీ మహిళా సంగీత సన్మండలీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి.విజయ, ఎమ్.వై.శేషురాణి ఆధ్వర్యంలో 3రోజులు పాటు శనివారం నుంచి సోమవారం వరకు సంగీత సద్గురు శ్రీత్యాగబ్రహ్మ ఆరాధన సంగీత మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ప్రధాన కార్యదర్శి రాణి తెలిపారు. ప్రతిరోజు ఉదయం లఘుకచేరీలు సాయంత్రం ప్రధాన కచేరీలు నిర్వహిస్తున్నామన్నారు. మొదటి రోజు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన శశాంక్ వేణుగాన కచేరీ, ఆదివారం ఉదయం బెజవాడ లక్ష్మీకాంత్ వారి నాదస్వర కచేరి, శోభయాత్ర, శ్రీత్యాగరాజ స్వామి విరచిత పంచరత్న కీర్తనల గానం, సాయంత్రం కొల్లూరు వందన తిరుపతి వారి గాత్ర సంగీత కచేరి, చివరి రోజు సునీల్ గార్గెన్, చెన్నైవారి గాత్ర కచేరి, ఆంజనేయోత్సవంతో కార్యక్రమాలు ముగుస్తాయన్నారు సమావేశంలో కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

